

క్రీడల్లో గెలుపోటములు సహజం : బాలూరి

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ఆటల్లో గెలుపోటములు సహజమని ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్టేడియంలో సీఎం కప్ జోనల్ స్థాయి తైక్వాండో క్రీడా పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తోందన్నారు. జిల్లాస్థాయిలో క్రమశిక్షణతో రాణించి ఎంపికైన క్రీడాకారులు.. రాష్ట్ర స్థాయిలోనూ జిల్లాకు మెడల్స్ తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని ఆయన ఈ సందరంగా సూచించారు.

● దివ్యాంగుల దినోత్సవం రోజున కేక్ కట్ చేసి తినిపిస్తున్న ఐటీడీఏ పీవో



దివ్యాంగులకు వరం.. వికాసం



● ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తరగతి గదులు



● డైనింగ్ హాల్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులు

- ఏజెన్సీ ప్రాంతంలోని దివ్యాంగుల కోసం 'వికాసం' పాఠశాల
- ఉట్నూర్‌ని కొమురం భీం ప్రాంగణంలో ఏర్పాటు
- రాష్ట్రంలో ఒకే ఒక్క పాఠశాల
- పాఠశాలలోని బాలికల కోసం ప్రత్యేక సౌకర్యాలు
- పలు అవార్డుల్లో మెరిసిన 'వికాసం' విద్యార్థులు
- పాఠశాలలో బాలబాలికలు మొత్తం 151 మంది.. అందులో 42 మంది బాలికలు, 109 మంది బాలురు

ఉట్నూర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): 'మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది, ఎదిగే కొద్ది ఒదగమని అర్థమందులో ఉంది' అని అన్నారు ఓ సినీకవి. ఆయన అన్నట్టుగానే ఏజెన్సీ ప్రాంతాల చిన్నారి దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వికాసం పాఠశాల విద్యార్థులు కూడా దినాదినాభివృద్ధి చెందుతున్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికాసం పాఠశాలను సందర్శించిన ప్రతీఒక్క అధికారి, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన వికాసం పాఠశాల ఎంతో మంది దివ్యాంగులను అక్కున చేర్చుకుంటోంది. ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులైన పిల్లలను పెంచడం, వారి ఆలనా పాలన చూసుకోవడం.. ఎంతో ఇబ్బందిగా ఉన్న ఈ రోజులలో వికాసం పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంతో ఆప్యాయంగా చూసుకుంటూ విద్యబుద్దులు నేర్పుతున్నారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ శాసన సభ్యుడు వెడ్మ బొజ్జుపటేల్‌లు సందర్శించిన సమయంలో దివ్యాంగులైన విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా వికాసం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పని తీరును వారు ప్రశంసించారు.

ఆర్‌వీ కర్ణన్ చొరవతో..

2014లో ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు నిర్వహించిన ఐఏఎస్ అధికారి ఆర్‌వీ కర్ణన్ ఆలోచనల నుంచి పుట్టింది వికాసం. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల భవితవ్యాన్ని మార్చడమే కాకుండా వారి కన్నతల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చని భావించారు. ఐఎఫ్ఎస్ అధికారిగా మహారాష్ట్ర లోని గడిచిరోలి ప్రాంతంలో అక్కడ ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల పాఠశాలను చూసి అదే స్ఫూర్తితో.. ఉట్నూర్ ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తాను కూడా దివ్యాంగుల కోసం పాఠశాలలను ప్రారంభించాలని భావించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో కొమురంభీం ప్రాంగణంలో ఐటీడీఏ ద్వారా ప్రత్యేక పాఠశాల భవనం నిర్మించారు. 2015 నవంబర్‌లో వికాసం పాఠశాలల ప్రారంభించారు. 97 మంది ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలతో కొనసాగుతున్న ఈ వికాసంలో.. ప్రస్తుతం వారి సంఖ్య 151కి చేరింది. అందులో 42 మంది బాలికలు, 109 మంది బాలురు ఉన్నారు.

తెలంగాణలోనే ఒకే ఒక్క పాఠశాల

వినికిడి లోపం, దృష్టి లోపం, బుద్ది మాంద్యం, శిశుపాక్షిక పక్షపాతం, లాంటి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వికాసం పాఠశాల మొదటిది. ఉచిత భోజన వసతితో పాటు సుశిక్షులైనా ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్య అందిస్తున్నారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు నిర్వహిస్తున్న ఈ పాఠశాలను 2024-25 విద్యా సంవత్సరానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్త ఆధ్వర్యంలో 8వ తరగతి వరకు ఉన్నతీకరించారు. ఆంగ్లం, తెలుగు మాధ్యమాలలో విద్యబోధన అందిస్తున్నారు. ప్రారంభంలో ఉపాధ్యాయులు, ఒక ఫిజియోథెరపిస్టుతో ప్రారంభించారు. విద్యార్థుల నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయుల అవసరం రావడంతో మరో ఐదుగురు సీఆర్టీలను ప్రత్యేక ఉపాధ్యాయులుగా నియమించారు.

బాలికల కోసం ప్రత్యేక సౌకర్యాలు

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల బాలికల కోసం ప్రత్యేక సౌకర్యాల భవనాన్ని నిర్మించారు. ఆధునిక సౌకర్యాలు కల్పించారు. ఐరన్ బెడ్స్, పరుపులు, చలికాలంలో స్నానానికి వేడి నీళ్ల కోసం గ్లిజర్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ప్రత్యేక స్నానాల గదులు నిర్మించారు. భోజన సమయంలో బాలబాలికల కోసం ప్రత్యేక డైనింగ్ హాల్ నిర్మించారు. తాగునీటి కోసం ఆర్‌వో ప్రాంతం కూడా ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఉన్న 97 మంది విద్యార్థులలో అడవి లోని కొందరు మంది దివ్యాంగ పిల్లలకు మాత్రమే సదరం సర్టిఫికెట్లు ఉండేవి. పీవో చొరవతో 151 మందికి సదరం సర్టిఫికెట్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రతీ రోజు మెనూ ప్రకారం రోజు వారి రుచికరమైన భోజనంతో పాటు పౌష్టికాహారం అందించడానికి ఏర్పాట్లు చేశారు.

(తరువాయి 6వ పేజీలో...)

సొంత పిల్లల మాదిరిగా చూసుకుంటున్నారు

: టేకం జంగు, 8వ తరగతి, ఉట్నూర్



వికాసం పాఠశాలలో సిబ్బంది అందరూ తమ సొంత పిల్లల వలే ప్రతీ ఒక్కరిని చూసుకుంటున్నారు. నేను పుట్టుకతోనే గుడ్డివాడిని. పుట్టిన సమయంలో తల్లిదండ్రులు బాధపడ్డారు. వికాసంలో చేరిన తర్వాత సంతోషిస్తున్నారు.

వికాసంలో చదుకోవడం అదృష్టంగా ఉంది

: ఆత్రం లక్ష్మి, మూడవ తరగతి



ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల పాఠశాల వికాసంలో చదువుకోవడం అదృష్టంగా ఉంది. పుట్టుకతోనే వినికిడి లోపం ఉంది. తల్లిదండ్రులు బీద రైతులు కావడంతో అదృష్టం కొలది వికాసం పాఠశాల దొరికింది.

వికాసం పాఠశాలకు ఉన్నత అధికారుల సహకారం ఉంది

: వికాస్, ప్రిన్సిపాల్, వికాసం పాఠశాల, ఉట్నూర్



జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గిరిజన సంక్షేమ శాఖ డీడీ, తదితర అధికారుల సహకారం వికాసంకు ఉండడంతోనే ప్రత్యేక అవసరాల గల విద్యార్థులు బాగా చదువుకుంటున్నారు. అధికారులు సందర్శించి తమ పాఠశాల సమస్యలను తెలుసుకొని.. వారే పూర్తిగా పరిష్కరిస్తున్నారు. 8వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులను కరీంనగర్ హైదరాబాద్‌లో ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పాఠశాలలో చేర్పిస్తున్నాం. ఇప్పటి వరకు 45 మంది విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. అందులో 20మంది విద్యార్థులు డిగ్రీ, మిగితా వారిని ఇంటర్మీడియట్, వృత్తి విద్య కోర్సులలో చేర్పించాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

కార్యకర్తలు, ప్రజలే నాకు అండ

- రాజకీయాలు నాకేం కొత్త కాదు
- అసెంబ్లీలో మొదటిసారి అడుగు పెట్టా
- స్థానిక పోరులో సత్తా చాటుతాం
- 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): రాజకీయాలలో 20 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉండి.. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా మొదటిసారి అడుగుపెట్టిన స్థానిక శాసన సభ్యుడు జాదవ్ అనిల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఆదివారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమానిన దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముఖ్యమంత్రిని, అధికారులను కలవడం జరుగుతుందన్నారు. అయితే ఎన్నికల అనంతరం తాను పార్టీ మారాలని కొంతమంది తప్పుడు ప్రచారం చేశారని, అయితే తనను నమ్మి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మా అధినాయకులు కేటీఆర్‌లు టికెటు కేటాయించడంతో.. నాపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు, ప్రచారం చేసిన కార్యకర్తలకు మోసం చేయనని దృఢ నిశ్చయంతోనే పార్టీ ఫిరాయించలేదన్నారు. తనకు రాజకీయ భవిష్యత్తు ఎంతో ఉందని అనుభవజ్ఞులైన వారు పేర్కొంటుండగా.. భవిష్యత్తును గుర్తుంచుకొని కార్యకర్తల అభీష్టం మేరకు బీఆర్ఎస్ పార్టీ పెద్దలపైన గౌరవంతో అంకిత భావంతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నానన్నారు. అలాగే, నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, పార్టీ కార్యకర్తల స్థితిగతులపై, అలాగే అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ఆయన ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మరిన్ని విషయాలను వెల్లడించారు..

ఆంధ్రజ్యోతి: గత ఎన్నికలలో తీవ్రమైన పోటీ ఉన్నా.. మీరు ఏ విధంగా గెలుపొందారు?

ఎమ్మెల్యే: ప్రజలకు నాపైన ఎంతో విశ్వాసం ఉంది. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తున్నా. నాపై నమ్మకం విశ్వాసంతో ప్రజలు నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతలను పెట్టడం జరిగింది. నా గెలుపు ప్రజలదే. ఒత్తిళ్లన్నింటినీ పక్కనపెట్టి ప్రజలు నన్ను గెలిపించారు.

ఆంధ్రజ్యోతి: గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయారు.. ఈసారి మీపై సానుభూతి పని చేసిందా?

ఎమ్మెల్యే: ఎమ్మెల్యేగా కావడానికి అలుపెరుగని పోరాటం చేశా. ప్రజలు, నా కార్యకర్తలు వెన్నంటి ఉండి వంద ఏనుగుల బలం ఇచ్చారు. అయితే నేను వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా. నాపై ప్రజలకు సానుభూతి సైతం ఉంది. గతంలో పనిచేసిన వారు ప్రజలను ఒప్పించ లేకపోయారు.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలోని కార్యకర్తలు, ప్రజల సమస్య లను ఏ విధంగా పరిష్కరిస్తారు?

ఎమ్మెల్యే: ప్రజలు, పార్టీ కార్యకర్తలు నాకు రెండు కళ్లు. నాపై పూర్తి విశ్వాసంతో నియోకవర్గ ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. నన్ను ఓడించేందుకు ప్రతిపక్షాల వారు తీవ్రంగా కృషి చేసినా.. ప్రజల అండ, కార్యకర్తల బలంతో ఎమ్మెల్యేగా ఈరోజు ఉన్నా. అర్ధరాత్రి అయినా ఏ ఒక్కరికీ కష్టం రాకుండా కంటికి పాపాల కాపాడుకుంటున్నాను. అన్న అని పిలిస్తే రాత్రి అయినా పగలైనా

(తరువాయి 6వ పేజీలో...)

శౌర్య దివస్‌ను జయప్రదం చేయాలి : ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): జనవరి 1న ఇంద్రవెల్లిలో నిర్వహించే భీమా కోరేగావ్ శౌర్య దివస్‌ను విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహారాష్ట్రలోని పుణే పట్టణంలో భీమా నది ఒడ్డున 1818 జనవరి 1న ఆత్మగౌరవం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి అమరులైన మహర్ వీరుల విజయగాథను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో అంబేద్కర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే, మనోహర్, ప్రధాన కార్యదర్శి వాగ్మారే కామరాజ్, భీం ఆర్మీ మండల అధ్యక్షులు సూర్యవంశీ ఉత్తం, తదితరులున్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

డిజిటల్ కంటెంట్‌తో మెరుగైన బోధన

● జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్య కేంద్రాల్లోనూ డిజిటల్ మాధ్యమాలు అందుబాటులోకి వచ్చాయని, వాటితో బోధన చేస్తే అభ్యాసన సామర్థ్యాలు మరింత మెరుగవుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపయోగపడేలా పట్టణంలోని జైనథ్ మోడల్ స్కూల్, కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకుడు గోన్నుల సత్యనారాయణ రూపొందించిన ఉచిత డిజిటల్ కంటెంటను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించిన అధ్యాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థుల కోసం ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన కంటెంట్ బోర్డు పరీక్షలతో పాటు నీట్ పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా తయారు చేసినట్లు తెలిపారు. సీడీ, లింక్, క్యూఆర్‌కోడ్ ద్వారా ఉచితంగా ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇందులో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రణత, కేజీబీవీ జిల్లా ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఆరోగ్య పాఠశాల సందానకర్త అజయ్, ప్రిన్సిపాల్ లుండే రాము, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

● చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్



కంది శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వివేక్

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. పట్టణంలోని మాల సంఘ నేతల సమావేశానికి జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన కంది శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం, ప్రజాసేవ భవన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులతో పాటు ఇతర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పలువురు నాయకులు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే సూచించారు. ఇందులో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మాజీ జడ్పీటీసీలు గోక గణేష్‌రెడ్డి, కొండగంగాధర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, నాయకులు దేరా కృష్ణారెడ్డి, కందుల సుకేందర్, రాకేష్, నరిగె ఆశన్నయాదవ్, తదితరులున్నారు.







పాల్గొన్న ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

ఇంద్రవెల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్ప మహపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన చింతావార్ సంతోష్ గురుస్వామి ఇంటి వద్ద మధ్యాహ్నం (మహాభిక్ష) అన్నదాన కార్యక్రమం అనంతరం పూజారీ దామోదర గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప, శరణంశరణం అయ్యప్ప, స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, అయ్యప్ప గురుస్వాములు కేంద్రే శ్యామ్, వినోద్, చింతావార్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి టెండర్లు పిలుస్తాం : ఆడె

బోథ్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌట(బి) గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలిపించి ఆలయ నిర్మాణాన్ని చేయించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేంద్ర పేర్కొన్నారు. ఆదివారం కౌట(బి)లో జరిగిన కొమరవెల్లి మల్లన్న స్వామి బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను మల్లన్న భక్తులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సాధ్యమైనంతవరకు తొందరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డితో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న కంది

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో జరుగుతున్న విశ్వశాంతి మహాయాగాన్ని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లి ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. యాంగం నిర్వహిస్తున్న స్వామిజి కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అన్నదానం కోసం తనవంతుగా కంది శ్రీనివాస్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందించారు. మహాయాగంలో జరిగే కార్యక్రమాలకు తనవంతు సహాయకారాలు ఉంటాయని నిర్వాహకులకు తెలిపారు. అనంతరం యాగశాలలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు లోక ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్లు సంద నర్సింగ్, బండారి సతీష్, యెల్మెల్వార్ రామ్‌కుమార్, తుమ్మల వెంకట్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మనిగెల నర్సింగ్, పద్మశాలి సంఘం తాలుకా అధ్యక్షులు బొమ్మకంటి రమేష్, పట్టణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, నాయకులు డేరాకృష్ణారెడ్డి, చిలుకూరి సతీస్, శ్రీలేఖ, తదితరులున్నారు.



పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఇంద్రవెల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నేటి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువర్యులను కొనియాడారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి, విద్యబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. 25 ఏళ్ల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదివిన నాటి మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం గ్రూప్ ఫొటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు. 25ఏళ్ల తర్వాత కలిసి చదివిన మిత్రులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యోగ క్షేమాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈవో నారాయణ, మాజీ హెచ్‌ఎం శివాజీ, మాజీ ఉపాధ్యాయులు కాంబ్లే ఉత్తం, కిషన్ రావు, మల్లేశం, మహేష్, మారుతిరావు, పూర్వ విద్యార్థులు జైస్వాల్ నరేష్ లాల్, గజానంద్, జైస్వాల్ గణేష్, సురేష్, మల్లేష్, మానిక్ రావు, జైపాల్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ పట్టణ మనుమయ కార్యవర్గం

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణ మనుమయ కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బ్రహ్మయ్య ఆధ్వరయంలో కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అక్కనపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా మండాజి మారుతి ఎన్నికయ్యారు. కోశాధికారిగా కే. చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

పెంబి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన పూజకు ఆదివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో వెంటనే 108కి ఫోన్ చేయడంతో కడెం 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన నాగపూర్ చేరుకొని బాలింతను అంబులెన్స్‌లో ఖానాపూర్ తరలిస్తుండగా మార్గం మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది అంబులెన్స్‌లో డెలివరీ చేశారు. పూజ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శిశువు క్షేమంగా ఉందని ఈఎంటీ కృష్ణ, పైలెట్ రాకేష్, ఆశా వర్కర్ వినోద తెలిపారు.

పేదల పక్షాన పోరాటాలు : సీపీఐ

ఇచ్చోడ, డిసెంబరు, 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పేదల పక్షాన పోరాటాలతో సీపీఐ అండంగా నిలుస్తోందని ఆ పార్టీ కార్యదర్శి కళ్లేపల్లి గంగయ్య అన్నారు. ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలో సీపీఐ పార్టీ జయంతి ఉత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయినా ప్రజల సమస్యల పరిష్కారానికి విరోచిత పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు చందు, సుమిత్, నగేష్, విజయ్, లక్ష్మణ్, వెంకటేష్, నాగోరావ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో చైతన్యం కోసమే ఇందిరా ఫెలోషిప్ క్లబ్‌లు : సుగుణ

ఉట్నూర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి, ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క తెలిపారు. ఇందిరా ఫెలోషిప్ ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశంగా ఆదివారం ఉట్నూర్ మండలంలోని తేజాపూర్, బోయవాడ, ఎన్టీఆర్‌నగర్, వడ్డెర వాడల్లో శక్తి అభియాన్ క్లబ్‌లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ సుగుణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

నేటి నుంచి పూసాయి ఎల్లమ్మ జాతర

● జాతరకు అందంగా ముస్తాబైన ఎల్లమ్మ ఆలయం, కొనేరు ● నెల రోజుల పాటు కొనసాగనున్న జాతర
● మొక్కులు తీర్చుకోనున్న ఇరు రాష్ట్రాల ప్రజలు, భక్తులు ● అలాల్ బంద్‌కు గ్రామస్థుల నిర్ణయం



జాతరకు ముస్తాబైన పూసాయి ఎల్లమ్మ ఆలయం





కొలువుదీరిన ఎల్లమ్మ, దుర్గామాత విగ్రహాలు

జైనథ్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూసాయి గ్రామంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే పూసాయి ఎల్లమ్మ (దుర్గామాత) జాతరకు పూసాయి ఎల్లమ్మ ఆలయం వివిధ రంగు రంగులతో ముస్తాబైంది. ఈ పూసాయి ఎల్లమ్మ జాతర పుష్యమాసం సోమవారం నుంచి మాగమాసం వరకు నెల రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా పూసాయిఎల్లమ్మ (దుర్గామాత)ఆలయం గర్భగుడి నుంచి వచ్చే నీరు కొనేరులో నిల్వ చేస్తారు. ఈ సందర్భంగా భక్తులు ప్రజలు స్నానం ఆడడానికి ముస్తాబు చేశారు.కొనేరులో స్నానం ఆడితే వివిధ చర్మ వ్యాధులు నయమవుతాయని వాటి నీటి పంట పొలల్లో చల్లితే వివిధ చీడ పీడల నమయం అవుతాయని భక్తులు, గ్రామస్థుల నమ్మకం. ఈ నెల రోజుల జాతరకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తరలివస్తారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మేకలు, కోళ్లను బలిఇచ్చి ప్రజలు పాడి పంటలతో ఉండాలని వేడుకుంటారు. పూసాయిలో నెల రోజుల పాటు కొనసాగే జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కాగా, పూసాయి ఎల్లమ్మకు బలిఇచ్చే కోళ్లు, మేకలు గొర్రెలకు ఈ సారి అలాల్ బంద్ చేస్తూ గ్రామస్థులు నిర్ణయం తీసుకున్నారు. సనాతన హిందూ సంప్రదాయం ప్రకారం భక్తులు నడుచుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ పోతారెడ్డి, గ్రామపెద్దలు దోషెట్టి గంగాధర్, బుర్రిచిన్నయ్య, బుద్దెరాజన్న, కుర్మ దేవన్నలు పేర్కొన్నారు.

దైవ చింతనతో మనిషిలో మార్పు : ఎమ్మెల్యే

బోథ్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): దైవచింతనతో మనిషిలో మార్పు వస్తుందని బోథ్ శాసనసభ్యులు అనిల్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కౌటా(బి) గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా స్వాగతించి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ కార్యక్రమాలను నిర్వహించడంలో కౌటా(బి) గ్రామం ముందు నుంచి ముందు వరుసలో ఉందన్నారు. గ్రామంలో ప్రతి ఏటా దైవ కార్యక్రమాలు ఘనంగా జరుపుకుంటున్నారని కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలో గ్రామం అభివృద్ధిలో పోటీ పడుతూనే దైవ కార్యక్రమాల నిర్వహించడంలో సహితం ఆదర్శంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మల్లన్న ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి మల్లన్న ఆలయ నిర్వాహకులు వడ్ల శ్రీనివాస్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, ఆదివారం మండలంలోని కౌటా(బి) గ్రామంలో గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు లింగారెడ్డి రూపొందించిన క్యాలెండరును ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్ బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆవిష్కరించారు.



బజార్‌హత్నూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

● **ముగిసిన కబడ్డీ, క్రికెట్ పోటీలు**

బజార్‌హత్నూర్: మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ, క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బిఆరెస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకే ఈ గ్రామీణ క్రీడా పోటీలను బిఆరెస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. దాదపు నెల రోజులుతిగఆ ప్రశాంతంగా ఎటువంటి గొడువలు లేకుండా క్రికెట్ పోటీలను నిర్వహించిన మండల యువజన అధ్యక్షుడు దుబ్బుల చంద్రశేఖర్‌ను అభినందించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ క్రీడాకారులకు, యువకులకు అన్నివర్గాల వారికి ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండగ నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కానిందె రాజారాం, సీనియర్ నాయకులు చిల్కూరి భూమన్న, మాజి సర్పంచ్‌లు రాములు, విద్యాసాగర, అనిత కవీందర్, నాయకులు సాయన్న, విలాస్, ప్రశాంత్, రమణ, జనార్ధన్, శరత్‌కృష్ణ, సాయి చైతన్య, అజయ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

● **క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం**

భీంపూర్ రూరల్: గ్రామాలలో యువత క్రీడలపై ఆసక్తి చూపాలని, క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం ఉంటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గుర్తు చేశారు. ఆయన ఆదివారం నాయకులతో కలిసి బెల్సారీ రాంపూర్‌లో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో 130 టీమ్‌లు పాల్గొనడం విశేషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు మడావి లింబాజీ, బక్కి గోవర్ధన్ యాదవ్, మార్శెట్టి అనిల్, మహేందర్ యాదవ్, షేక్ అఫ్రోజ్, మేకల ప్రవీణ్, రవీందర్ జాదవ్, గంధం రమణ, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

● **సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే**

నేరడిగొండ: బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణశెట్టికి మంజూరైన రూ.17500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ నేరడిగొండ మండలంలోని తన నివాసంలో అందజేశారు.

ఐక్యంగా ఉంటూ హక్కులు సాధించుకోవాలి

● **చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వివేక్**

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మాల కులస్తులు ఐక్యంగా ఉంటూ వారి హక్కులను సాధించుకోవాలని, దానికి తాను ముందుంటానని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన మాల సంఘం సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ కులాలను విభజిస్తే రిజర్వేషన్లు



మాట్లాడుతున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్

పోయే ప్రమాదం ఉందని అప్పుడే రాజ్యాంగం ద్వారా బీఆర్ అంబేద్కర్ చెప్పారని పేర్కొన్నారు. ఆత్మగౌరవం కోసమే తాను నేడు మాలల హక్కుల కోసం బయటకు వచ్చానని తెలిపారు.

● **ప్రజా పాలనలో ప్రతీఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు**

తలమడుగు: ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం తలమడుగు మండలం మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరంలోనే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. అనంతరం చిన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిను, మాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్యను తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి, మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, మాజీ జడ్పీటీసీలు కొండా గంగాధర్, బాబన్న, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు భూపెల్లి శ్రీధర్, డేరా కృష్ణారెడ్డి, ఈనాడు సంజీవ్, గాజుల సాంబశివు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్టీలపై ప్రభుత్వం చిన్నచూపు : ఎంపీ

ఉట్నూర్, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన విద్యారంగం అరణ్య రోధన పడుతున్నా.. సీఆర్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి కరుణ లేదని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఆరోపించారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీ డీఏ కార్యాలయం ముందు 14 రోజులుగా సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న సీఆర్టీలకు భారతీయ జనతా పార్టీ తరఫున సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాథోడ్‌రితేష్, మాజీ జడ్పీటీసీ వాఘ్మారే జగ్జీవన్, మాజీ వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, కొండేరి రమేష్, మహిళ నాయకురాలు జాదవ్‌సుమన్‌బాయి, కందుకూరి రమేష్, సాడిగే రాజేశ్వర్, లింగగౌడ్, బింగి వెంకటేశ్, కనక తుకారాం, మోతేరాజన్న, రాథోడ్ శేషరావు, తదితరులు పాల్గొన్నారు.

'అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తున్నాం'

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌సా బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమాన పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. ఆదివారం స్థానిక బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రంలో సీపీఎం పార్టీ వివిధ లౌకిక ప్రజాస్వామిక రాజకీయ పార్టీలు, ప్రజా, సామాజిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానిక ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలు భారత రాజ్యాంగాన్ని మర్చి దాని స్థానంలో మనుస్మృతిని తీసుకు రావాలన్న ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమే అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు అనేక సార్లు భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మాట్లాడారన్నారు. ఇందులో సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాలమల్లేష్, బీఆర్ఎస్ నాయకులు విజ్జగిరి నారాయణ, సాజిదొద్దిన్, కాంగ్రెస్ నాయకులు మునిగెల నర్సింగ్, బోర్లశంకరయ్య, సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి దేవేందర్, నాయకులు చిల్కదేవిదాస్, సీపీఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు నంది రామయ్య, నాయకులు జగన్‌సింగ్, సీపీఎం న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, తదితరులున్నారు.



జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులను సన్మానిస్తున్న బోరంచు

నిబద్ధతతో ముందుకు సాగాలి

● **కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు**

మావల, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రజల క్షేమాన్ని కాంక్షిస్తూ, నిబద్ధతతో ముందుకు సాగాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఇటీవల నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శ సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందిస్తూ, మరింత భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిదాయకంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతీఒక్కరికీ శుభాభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మరింత కష్టపడి విజయావకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. కేవలం వ్యక్తులకోసం కాకుండా పార్టీ కోసం కష్టపడాలని, ఒక సాధారణ కార్యకర్తగా దాదాపు 20 ఏళ్లగా పార్టీకోసం కష్టపడుతూ ఉన్న తనకి డిసిసి అధ్యక్ష పదవి అడిగే అవకాశం వచ్చిందని అన్నారు. ఇందులో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రావ్, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు నహీద్, ఉపాధ్యక్షుడు రూపెష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అర్పత్, పరమేశ్వర్, బోథ్ నియోజకవర్గ అధ్యక్షుడు పోతారెడ్డి, ఉపాధ్యక్షుడు అనీష్, టౌన్ ప్రెసిడెంట్ సుగత్, ఉపాధ్యక్షుడు రంజిత్, జైనథ్ అధ్యక్షుడు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



వికాసం పాఠశాల ప్రవేశ ద్వారం

దివ్యాంగులకు వరం.. వికాసం

(5వ పేజీ తరువాయి...)

అవార్డుల్లో మెరిసిన వికాసం

2016లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ పాఠశాల అవార్డుల్లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును వికాసం అందుకుంది. 2022లో స్వచ్ఛత విద్యాలయ పురస్కార్ అవార్డును అప్పుడు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నారు. 2022లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో వికాసం పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో పథకాలను సాధించుకున్నారు. 2023లో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా ఒలింపిక్ క్రీడలలో వికాసం పాఠశాల విద్యార్థులు నాలుగు బంగారు పథకాలు మూడు రజత పథకాలు ఐదు కాన్స పథకాలను సాధించడం హర్షనీయం. గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఆటల పోటీలలోమొదటి రెండు బహుమతులను వికాసం విద్యార్థులు అందుకుంటున్నారు. ఈ పాఠశాలకు క్రాఫ్ట్ టీచర్, మ్యూజిక్ టీచర్లను నియమిస్తే మరింత ప్రయోజనంగా ఉంటుందని పరిశీలకులు అంటున్నారు. వికాసం విద్యార్థుల కోసంకంప్యూటర్ విద్య కూడా అందుబాటులోకి తెస్తే మరింత ప్రయోజనం కలిగించవచ్చు.

ప్రజలు, కార్యకర్తలే నాకు అండ

(5వ పేజీ తరువాయి...)

వారికి అండగా నిలుస్తున్నా.. వారి విశ్వాసం ఎక్కడా చెదరనీయకుండా నాకున్న పాత పరిచయాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా.

ఆంధ్రజ్యోతి: మీకు ఎమ్మెల్యేగా అనుభవం లేదు కదా!! సమస్యలను ఎలా పరిష్కరిస్తారు?

ఎమ్మెల్యే: నాకు రాజకీయాలు కొత్త కాదు. నేను రాజకీయ వారసత్వ కుటుంబంలో నుంచి రావడం జరిగింది. మా తండ్రి రాజుర గ్రామ సర్పంచ్‌గా చేశారు. ఆయన ద్వారా రాజకీయ పరిజ్ఞానాన్ని నేర్చుకొని రాజకీయాల్లో దాదాపు 20ఏళ్ల నుంచి ఉన్నా. అయితే రాజకీయ ఎత్తుగడలు ఎవరు ఎన్నివిధాలుగా వేసినా తట్టుకునే శక్తి నాకు ఉంది. అసెంబ్లీకి మొదటిసారి నన్ను నియోజకవర్గ ప్రజలు పంపించినప్పటికీ.. అసెంబ్లీలో నియోజకవర్గ ప్రజల గొంతుకై ప్రభుత్వముందు సమస్యలను ఉంచుతున్నా. దశల వారీగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తా. హామీలను నెరవేరుస్తా.

ఆంధ్రజ్యోతి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పాత్ర పార్టీ పరంగా ఎలా ఉంటుంది?

ఎమ్మెల్యే: స్థానిక ఎన్నికల పోరులో సత్తా చాటుతాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్న పూర్తి విశ్వాసం ఉందన్నారు. అయితే కార్యకర్తలు ఇప్పటి నుంచే స్థానిక సంస్థల ఎన్నికల పోరాటానికి సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమగుతుండడంతో ప్రజల్లో ఈ ప్రభుత్వంపైన వ్యతిరేకత పెరిగిపోయింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన ప్రజలకు పూర్తి విశ్వాసం ఉంది. నా పైన నమ్మకంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తీరుతారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు మాత్రం బీఆర్ఎస్ పార్టీదే. ముఖ్యంగా రైతాంగం తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురి అయ్యింది. వారిని ప్రభుత్వ మోసగించినందున స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు ప్రజలు తమ వైపు తప్పకుండా నిలుస్తారు.



మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

సీఎం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న పోరాటం రాజ్యాంగ, న్యాయబద్ధమైందని పీసీసీ హోదాలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని వారు ఆదివారం సందర్శించి సంఘీభావ ప్రకటించారు. ఉద్యోగులు కోరుతున్నవి గొంతెమ్మ కోరికలు కావని ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

'రైతు బజార్ ముందు దుకాణాలు పెట్టొద్దు'

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ ముందు రైతులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. రైతు బజార్‌లో అవకాశం ఇవ్వడంతో తాము రోడ్డుపైన విక్రయాలు చేయాల్సి వస్తుందని వాపోయారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ సీఐ సునీల్ రైతులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం రోడ్డు పక్కన దుకాణాలను తొలగించారు. రైతు బజార్ లోపలనే విక్రయాల జరుపుకోవాలని, బజార్ ముందు రహదారిపై దుకాణాలు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

ఇచ్చోడ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిరిచెల్మ అటవీ ప్రాంతం నుంచి అర్ధరాత్రి సమయంలో ద్విచక్రవాహనంపై టేకు సైజులను తరలిస్తుండగా వెంబడించి పట్టుకున్నట్లు అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రహదారుల వెంట ఎవ్వరులేని సమయంలో ద్విచక్ర వాహనానికి వేనుక వైపు తయారు చేసుకున్న సైజులను తాడు సహాయంతో కదలకుండా కట్టి మండల కేంద్రానికి తరలిస్తు సోమ్ము చేసుకుంటున్నారు. కొందరు అక్రమార్కులు. నిత్యం లాగానే తరలిస్తున్న కలపను ఒక్కసారిగా అటవీ అధికారులు అడ్డుకోవడంతో దుండగులు వాహనాలను వదిలి అక్కడినుంచి పారిపోయారు. దుండగులు వదిలేసిన రెండు ద్విచక్రవాహనాలతో పాటు దాదాపు 27,200 విలువైన 12 టేకు సైజులను పట్టుకున్నట్లు అటవీ అధికారులు తెలిపారు.

'మాదవరావు మృతి తీరని లోటు'

ఉట్నూర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): కామ్రెడ్ గొర్రెపాటి మాధవరావు మృతి మానవ హక్కుల వేదికకు తీరని లోటు అని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆత్రం భుజంగరావు అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లోని మాధవరావు స్వగృహంలో భౌతిక కాయాని సందర్శించి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కామ్రెడ్ గొర్రెపాటి మాధవరావు హెచ్ఆర్ఎఫ్ వ్యవస్థాపకులలో బాలగోపాల్‌తో పాటు మాధవరావు ఒకరని అన్నారు.



పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఆత్రం భుజంగరావు దంపతులు



పవర్ ట్రాన్స్‌ఫార్మర్

నిర్వహణాలోపం విద్యుత్ వినియోగదారులకు శాపం

- రెండో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ లేక పెరుగుతున్న సమస్యలు
- పెరుగుతున్న విద్యుత్ సరఫరా అంతరాయలు

భైంసా, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): లోపభూయిష్టమైన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణ వ్యవస్థ మున్సిపల్ కేంద్రమైన భైంసా విద్యుత్ వినియోగదారులకు శాపంగా పరిణమిస్తోంది. విద్యుత్ సరఫరాలో చోటుచేసుకుంటున్న సమస్యలను పరిష్కరించే విషయంలో అధికారులు అవలంబిస్తున్న బాధ్యతారాహిత్య వైఖరి విధానాలు, నిర్లక్ష్యపూరిత ధోరణులతో వినియోగదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. రోజుకు 3నుంచి నాలుగు పర్యాయాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో విసిగెత్తి పోతున్నారు.


● రెండున్నర నెలలుగా ఒకే పవర్ ట్రాన్స్‌పార్మర్‌తో నిర్వహణ

పట్టణ 33/11 కేవీ సబ్‌స్టేషన్ రెండు 8ఎంవీఏ ట్రాన్స్‌ఫార్లతో నిర్వహణ జరిగేది. పట్టణాన్ని ఏడు ఫీడర్ల కింద విభజించి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అయితే రెండున్నర నెలల క్రితం నిర్వహణ లోపంతో రెండింటిలో ఒక పవర్ ట్రాన్స్‌పార్మర్ కాలిపోయింది. అప్పటినుంచి ఒక పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పైనే పట్టణంలోని అన్నిప్రాంతాలకు సరఫరా విద్యుత్ సరఫరా జరుగుతోంది. పట్టణానికి చెందిన ఏడుఫీడర్లలలో ఎక్కడ లైన్‌ట్రిప్పు ఏర్పడిన అంతటా విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. సంబంధిత లైన్ ట్రిప్పును గుర్తించి సమస్య పరిష్కరించిన పిదపనే నిలిచిన విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతోంది. సబ్‌స్టేషన్‌లోని ఏడు ఫీడర్లలో లైన్‌ట్రిప్పు ఏర్పడిన ఫీడర్‌ను గుర్తించిలోడ్ నియంత్రికను నిలిపివేసి సమస్య పరిష్కరించేందుకు పావుగంట నుంచి అర్ధగంట వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. లైన్‌ట్రిప్పు సమస్యతోపాటు ఇతర వివిధ కారణాలతో నిత్యం విద్యుత్ సరఫరాలో అంతరాయం చోటుచేసుకుంటోంది. కాలిపోయిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు పూర్తవ్వక సమస్యలు పెరుగుతున్నాయి. దెబ్బతిన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తుల కోసం తరలించి 2నెలలకు పైగానే కాలం గడిచిపోయింది. విద్యుత్ ఉన్నతాధికారులు భైంసా పట్టణ పరిధిలోని సబ్‌స్టేషన్‌లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించి సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని వినియోగదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.కాలిపోయిన పవర్ ట్రాన్స్‌పార్మర్‌స్థానంలో మరో ట్రాన్స్‌ఫార్మర్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నారు ఇదే క్రమంలో అస్తవ్యస్తంగా మారిన నిర్వహణ వ్యవస్థను సైతం గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





నోటికి గుడ్డ కట్టుకుని నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు



ఉద్యోగులకు మద్దతుగా మాట్లాడుతున్న ముథోల్ శాసన సభ్యులు రామారావు (ఫైల్)

సమగ్రశిక్షాలో అసమగ్ర విధానం!

- సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో ఉద్యోగులు ● బోధనేతర సిబ్బంది సైతం అదేబాటలో.. ● ప్రభుత్వాలు మారుతున్నా పట్టించుకోని వైనం
- డిమాండ్లను నెరవేర్చాలంటున్న సంఘాల నేతలు ● ఉద్యోగుల సమ్మెకు పెరుగుతున్న మద్దతు

నిర్మల్‌రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమగ్రశిక్షా అభియాన్‌లో అసమగ్ర విధానం సాగుతోందని ఉద్యోగులు ఆందోళన బాటపట్టారు. అధికారం కోసం హామీలు ఇచ్చి పదవులు చేపట్టగానే వాటిని బుట్టదాఖలు చేస్తున్న నాయకుల వైఖరితో విద్యాశాఖ సమగ్రశిక్ష ఉద్యోగులు నిజంగా 'శిక్ష' అనుభవిస్తున్నారు. అధికారంలో ఎవరున్నా సరే వీరి తలరాతలు మాత్రం మారడం లేదు. సమగ్రశిక్షలో అసమగ్ర విధానం కొనసాగుతోంది. తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 20రోజులుగా నిరవధిక సమ్మె ఫలితంగా ఎమ్మార్సీలో విద్యాసంబంధిత పనులు స్తంభించాయి. భవిత సెంటర్లు మూతబడ్డాయి. కేజీబీవీలో బడుగు, బలహీన వర్గాల బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. పూర్తిస్థాయి రెసిడెన్షియల్ విధానంలో బోధన జరుగుతోంది. గత పక్షం రోజులుగా వీరంతా విద్యకు దూరమయ్యారు. డ్రాప్ అవుట్, విధివంచిత, అనాథ, నిరుపేద, బాల కార్మికులకు ఆశ్రయం కల్పిస్తున్న అంప్లన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బోధనేతర సిబ్బంది సైతం పూర్తిస్థాయిలో సమ్మెకు దిగుతుండడంతో విద్యార్థులు వారి ఇళ్లకు వెళ్లవలసిన దుస్థితి నెలకొంది. వీరిని తిరిగి పాఠశాలలకు రప్పించడం ఉపాధ్యాయులకు, అధికారులకు తలకు మించిన భారమవుతుంది. దివ్యాంగ బాల బాలికల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతున్న భవిత కేంద్రాలు పూర్తిగా మూతబడ్డాయి. పిల్లలకు శిక్షణ కుంటుపడింది. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో బాలికలు కేజీబీవీ, యూఆర్‌ఎస్‌లలో విద్యార్థులు ఇంటి బాట పడుతున్నారు.

అధికారుల అలసత్వం..

కలెక్టర్ జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ మెరిట్ రాత పరీక్ష లేదా ఇంటర్వ్యూ ద్వారా ఎంపికైన ఉద్యోగులు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటాతో వీరికి వేతనాలు చెల్లిస్తారు. రాబోయే విద్యా సంవత్సరానికి ఆయా పాఠశాలల మౌళిక వసతులకు, శిక్షణ కార్యక్రమాలకు, సిబ్బంది వేతనాలకు సంబంధించి ప్రతిపాదనలను రాష్ట్ర విద్యాశాఖ కేంద్రానికి (ప్రాజెక్టు అప్రూవల్ బోర్డ్) నివేదిస్తుంది. ఈ మేరకు కేంద్రం నిధులను విడుదల చేస్తోంది. గత కొన్నేళ్లుగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష సిబ్బంది వేతనాలు రూపాయి కూడా పెంచకుండా ప్రతిపాదనలు పంపుతున్నారు. ఫలితంగా వీరు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో (రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు) ఏడాదికి 10 శాతం మేరకు పెంచుతూ వేతనాలు చెల్లించేవారు. కానీ ఇలా జరగడం లేదు.

మాట తప్పిన నాయకులు

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రతీ ఒప్పంద ఉద్యోగిని క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చింది. 10 ఏళ్ల బీఆర్‌ఎస్ పాలనలో తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వీరు కలవని నాయకులు లేరు తొక్కని గడపలేదు. సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని అంటూనే చివరికి మొండిచేయి చూపారు. ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, వంద రోజుల్లో సచివాలయానికి పిలిపించి మీ సమస్యలు పరిష్కరిస్తామని, పేస్కేల్ ఇప్పిస్తామని 2023 సెప్టెంబరులో నాటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి హన్మకొండ వేదికగా సమగ్రశిక్ష ఉద్యోగుల దీక్ష శిబిరానికి హాజరై ప్రకటించారు. ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా అప్పటి సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క తనను కలిసిన సమగ్రశిక్ష ప్రతినిధులకు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ నాడు వీరిపోరాటాలకు బాసటగా నిలిచినవారే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ప్రభుత్వం కనీసం ఒక్క సమీక్ష కూడా చేయలేదు.



సమ్మెలో కూర్చున్న అమ్మకు మద్దతుగా కార్టూన్ ప్రదర్శిస్తున్న చిన్నారి

సమగ్ర శిక్షకు సకలం మద్దతు

గత రెండు వారాలుగా జరుగుతున్న సమ్మెకు బీజేఎల్పీ నేత, స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ నిర్మల్‌లో నిర్వహిస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. వారు చేస్తున్న పోరాటానికి బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు వీరికి సంఘీభావంగా సమ్మె శిబిరానికి హాజరై మద్దతు తెలుపుతున్నారు. ఎంఈవోలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు వీరి సేలను గుర్తు చేస్తూ వీరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

న్యాయస్థానాల తీర్పు అమలేది?

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది. కేజీబీవీ, యూఆర్‌ఎస్‌లో స్కావెంజర్ నుంచి ప్రత్యేక అధికారి దాకా, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీసీవోలు, మెసెంజర్లు, ఐఈఆర్పీలు, డీపీవో సిబ్బంది ఇలా ఏ ఒక్కరికి కనీస వేతనాలు చెల్లించడం లేదు. విధి నిర్వహణలో ఉద్యోగి మృతి చెందితే ఆ కుటుంబానికి చిల్లిగవ్వ చెల్లించడం లేదు. కారుణ్య నియామకం ఊసేలేదు. ఉద్యోగులే చందాలు వేసుకుని బాధిత కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. 60 ఏళ్లు నిండగానే ఎలాంటి ప్రయోజనం కల్పించకుండా ఉన్న ఫలంగా ఇంటికి పంపుతున్నారు. అప్పటి వరకు ఆ చిన్న వేతనంపై ఆధారపడ్డ కుటుంబం నేడు రోడ్డున పడే దుస్థితి వచ్చింది. తాజాగా హైకోర్టు ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించలేమని (జీవోనెంబర్ 16 కొట్టి వేసింది) తీర్పు వెలువరించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సమీక్ష చేసే అవకాశం ఉంది. కానీ ఒప్పంద ఉద్యోగులను సంబంధిత శాఖలో విలీనం చేసి ఈ లోపుగా ఉద్యోగులకు కనీస వేతన స్కేల్‌ను అమలు చేసే వెసులుబాటు ప్రభుత్వానికి ఉంది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు డిసెంబరు, జనవరి నెలలు అకాడమిక్ పరంగా చాలా సిలబస్ పూర్తి చేసి పునశ్చరణ తరగతులు, హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటుచేసుకుంటున్నా యి. విద్యాశాఖను స్వయంగా ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారు. కాబట్టి ప్రత్యేక చొరవచూపి ఇటు విద్యార్థులకు నష్టం కాకుండా అటు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పలువురు కోరుతున్నారు.



విద్యాశాఖలో విలీనం చేయాలి

- భూసారపు గంగాధర్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా జేఏసీ అధ్యక్షులు

సమగ్రశిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నా. స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం.



30 శాతం వెయిటేజ్ ప్రకటించాలి

- గాంధారి రాజారత్నం, సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి

గత 18 - 20 సంవత్సరాల నుంచి విద్యావ్యవస్థలో ఉంటూ పనిచేస్తున్న వారందరికీ 30శాతం వెయిటేజ్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

సోనాల మండలం పూర్తిస్థాయిలో ఏర్పాటుకు

అధికారుల కసరత్తు!



సోనాలలో ఏడీసీసీ బ్యాంకు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, డైరెక్టర్ (ఫైల్)

బోథ్, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): సోనాల ప్రజల ఆందోళనలతో ప్రభుత్వం ఎట్టకేలకు సోనాలను మండలంగా ప్రకటించక తప్పలేదు. దీంతో ఇటీవల జరిగిన ఇందిరమ్మ సర్వేతోపాటు ప్రజాపాలన సర్వేలో సోనాల మండలకేంద్రానికి ప్రత్యేకకోడ్ కేటాయించడంతో మండలం ఏర్పాటు నిర్ణయం ప్రభుత్వం తీసుకున్న దానిని అమలు చేస్తోందని గ్రామస్థులు భావించారు. ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటుకు శరవేగంగా ముందుకు కదులుతున్నారు.

● కార్యాలయాల ఏర్పాటుకు కసరత్తు

కొత్తగా ఏర్పాటైన సోనాల మండలకేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానికంగా ఉన్న అధికారులు ప్రభుత్వ భవనాలను తహసీల్దార్, మండల ప్రజాపరిషత్, సహకార బ్యాంకు, పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయం ఏర్పాటుచేయాలని దృష్టిసారించారు. దీంతో స్థానిక తహసీల్దార్ సుభాష్‌చంద్ర శనివారం ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు స్థానిక మాజీ ఎంపీపీతో పాటు గ్రామస్తులతో కలిసి మాట్లాడడం జరిగింది. పాఠశాలలో ఉన్న భవనాలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించుకునేందుకు వాటిని పరిశీలించారు. వారం వ్యవధిలో ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించాలని నిర్ణయించుకుంటున్నారు.

● సిబ్బంది సర్దుబాటు

సోనాల మండలకేంద్రంలో విధులు నిర్వహించేందుకు స్థానికంగా ఉన్న మండల పరిషత్ తహసిల్దార్ కార్యాలయాల నుంచి సిబ్బందిని సర్దుబాటుచేసి ఆలోచనలో అధికార యంత్రాంగం ఉన్నట్లు సమాచారం. ఎంపీడీవో కార్యాలయం నుంచి ఇద్దరిని తహసీల్దార్ కార్యాలయం నుంచి నలుగురిని సోనాల మండల కేంద్రానికి పంపించనున్నట్లు తెలిసింది. మిగతా సిబ్బందిని ఇతర మండలాల నుంచి ఇక్కడికి పంపించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అంతేగాక ఆయా మండలాలకు సంబంధించిన రికార్డులను అధికారులుసిద్ధంచేసి ఉంచారు. కార్యాలయాలను స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఏర్పాటు చేయాలని చర్యలు చేపడుతున్నారు.

● స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ప్రత్యేక మండలంలో ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుంది. మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండే విధంగా చర్యలు చేపట్టారు అయితే ప్రస్తుతం నూతనంగా ఏర్పాటైన సోనాల మండలంలో జనాభా ప్రాతిపదికన మరో రెండు ఎంపీటీసీ స్థానాలు పెరిగే ఆస్కారముంది. అంతేగాక మండల అధ్యక్షుడు, జడ్పీటీసీలు సైతం ఈమండలం నుంచి ఎన్నుకోనున్నారు. అయితే రిజర్వేషన్ల ప్రాతిపదికన సోనాల మండలంలో ఉన్న రాజకీయ నాయకుల భవితవ్యం ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది.

● ఏడీసీసీ బ్యాంక్ నిర్మాణంపై దృష్టి

నూతనంగా ఏర్పడిన మండల కేంద్రంలో సహకార సంఘం కోసం కేటాయించిన స్థలంలో నూతనంగా సహకార బ్యాంకును నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే ఇటీవల భవన నిర్మాణంపై అధికారులు చర్యలు చేపట్టారు. అంతేగాక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల కోసం అవసరమైన భూమిని సేకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఏది ఏమైనా రానున్న రోజుల్లో అన్ని హంగులతో మండలం ఏర్పాటు కానుంది.



సోనాల మండల కేంద్రం కార్యాలయాల కోసం భవనాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

బుద్ధుని బోధనలను అనుసరించాలి



విద్యార్థులకు బోధిస్తున్న బౌద్ధ గురువు


భైంసా,డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సన్మార్గంలో పయనిస్తూ బుద్ధుని బోధనలు అనుసరిస్తే సత్ఫలితాలు ఉంటాయని బౌద్ధ గురువులు సూచించారు. ఆదివారం భైంసాలోని బుద్ధ విహర్‌లో విద్యార్థులకు నిర్వహించిన బుద్ధ వందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పంచశీల సూత్రాలను వివరించి వాటికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. మనస్సును శుద్ధిచేసుకొని ముందుకు సాగాలన్నారు. బుద్ధుని బోధనలు అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల భైంసాడివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్‌జాడే, కన్వీనర్ ధర్మాజీ చందనే ఆధ్వర్యంలో బుద్ధ వందనం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు చదువుపట్ల అసక్తి కలిగించే చర్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు జనరల్ నాలెడ్జీ పుస్తకాలు, నోట్ బుక్కులను పంపిణీ చేశారు. బుద్ధ విహర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బుద్ధ వందనం కార్యక్రమంలో పట్టణ పరిధిలోని అన్ని కాలనీల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన పేయింటింగ్ శిక్షణా శిబిరం



పేయింటింగ్ ప్రదర్శిస్తున్న విద్యార్థులు

బాసర, డిసెంబరు29: (ఆంధ్రజ్యోతి): బాసర ఆర్జీయూకేటీ హెరిటేజ్ క్లబ్ ఆధ్వర్యంలో మూడురోజుల పేయింటింగ్‌పై శిక్షణా శిబిరం ఆదివారం ముగిసింది. శిబిరానికి ఆర్జీయూకేటీ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్ సం దేశాన్నిస్తూ విద్యార్థుల కళా ప్రతిభను అభినందించారు. సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన ప్రముఖ కళాకారుడు ధనలకోట నాగేశ్వర రావు, సాయికిరణ్‌లు శిక్షణఇచ్చారు. వైస్ చాన్సలర్ విద్యార్థుల సృజనాత్మక సామర్థ్యాన్ని అన్వేషణలను ప్రోత్సహించారు. విద్యార్థులలో కళాత్మక నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చేర్యాల పెయింటింగ్ ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. కార్యక్రమానికి డాక్టర్ నాగరాజు, ఇన్‌చార్జీ ఏవో హాజరై వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వించదగిందని పేర్కొన్నారు. చేర్యాల పెయింటింగ్ కళను నేర్చుకోవడం గొప్ప అనుభూతిని విద్యార్థులకు శిక్షణ రూపంలో ఇచ్చినందుకు కళాకారులను అభినందించారు. భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వము ఈ కళకు పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. ధనాల కోటేశ్వరరావు ప్రతిభగల కళాకారుడని అనేక అవార్డులు సొంతం చేసుకున్నారని తెలిపారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో వివిధ విశ్వవిద్యాలయాలు పాఠశాలల్లో అనేక వర్క్‌షాపులను నిర్వహించిన ఘనత వీరి సొంతమని కొనియాడారు. మూడు రోజుల శిక్షణ శిబిరంలో దాదాపుగా 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పిక్ మీకే కోఆర్డినేటర్ డాక్టర్ రాకేష్‌రెడ్డి, బద్రి నారాయణ, నాగలక్ష్మీ, విద్యార్థి కోఆర్డినేటర్ మహబూబ్, విజయ్ యాదవ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మాజీ పీఎం మన్మోహన్ సింగ్ సంతాప సభ

సారంగాపూర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దశరథ్ రాజేశ్వర్, బి. నర్సయ్యలు మాజీ పీఎం మన్మోహన్‌సింగ్ సంతాప సభను నిర్వహించారు. ఈ సందరంగా మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి మన్మోహన్‌సింగ్ ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ్ రెడ్డి, లక్ష్మణ్, రాజు, ముత్యం రెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాలచక్రం 2024

సాగునీటికి స్వర్ణయుగం!

- 2024లో ప్రాజెక్టులు, కాలువలకు భారీగా నిధులు
- మంత్రి సీతక్క పర్యవేక్షణలో కడెంకు పూర్వవైభవం
- సిరాల ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా నిధులు
- కాల్వల మరమ్మతులకు, చెక్‌డ్యాంల నిర్మాణాలకు సర్కారు గ్రీన్ సిగ్నల్
- తొలగనున్న అన్నదాతల కష్టాలు


• సదర్‌మాట్ బ్యారేజీ ఇదే..



• కడెం ప్రాజెక్టు ఇదే..


• విద్యుత్ సరఫరా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇరిగేషన్, ఎన్‌పీడీసీఎల్ అధికారులు

నిర్మల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): 2024 సంవత్సరం సాగునీటి పరంగా నిర్మల్‌కు సువర్ణ అధ్యయంగా నిలవనుంది. జిల్లాలో సాగునీటి రంగాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా అధికారులు పంపిన ప్రతిపాదనలను సైతం పక్కనపెట్టి నయాపైసాను విడుదల చేయలేదు. దీని కారణంగా కడెం ప్రాజెక్టు ఉపద్రవం ఏర్పడడం అలాగే సిరాల ప్రాజెక్టు కొట్టుకుపోవడం లాంటి పరిణామాలు చోటుచేసుకోవడం జిల్లా సాగునీటి రంగానికి చేదు అనుభవంగా మిగులుస్తున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గతంలో మాదిరిగా కాకుండా సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అధికారులు పంపిన ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతుండడమే కాకుండా అవసరమైన మేరకు నిధులను సైతం విడుదల చేస్తూ అన్నదాతలకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించే దిశగా చర్యలను వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగానే నిర్మల్ జిల్లాకు ఇంచార్జీ మంత్రిగా వ్యవహరిస్తున్న సీతక్క ఇక్కడి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తుండడం రైతులకు వరం గా మారుతోంది. మొదట ఆమె కడెం ప్రాజెక్టుపై సమీక్ష జరిపి అత్యవసరంగా రూ.7 కోట్ల నిధులను విడుదల చేయించి గేట్లు, కౌంటర్‌వేట్ల ఏర్పాటుతో పాటు ఇతర ఆధునీకరణ పనులన్నింటిని పూర్తి చేయించారు. దీనికారణంగా ప్రాజెక్టుకు ఈ సారి ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగినప్పటికి గేట్ల నుంచి దిగువకు ఎప్పటికప్పుడు నీరును విడుదల చేసి గత పరిస్థితులను చక్కదిద్దారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జు అభ్యర్థన మేరకు మంత్రి సీతక్క మరమతు పనులను సైతం ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించి కడెం ప్రాజెక్టు కింద దాదాపు 68 వేల ఎకరాల ఆయకట్టుకు ఈ ఖరీఫ్‌లో సాగునీరు అందించగలిగారు. అలాగే గత వరదల కారణంగా పూర్తిగా కొట్టుకుపోయిన సిరాల ప్రాజెక్టును పునర్ నిర్మించేందు కోసం ప్రభుత్వం రూ.10 కోట్లను కేటాయించడమే కాకుండా దీనికి అనుగుణంగా టెండర్ ప్రక్రియను సైతం పూర్తి చేసింది. ప్రస్తుతం సిరాల ప్రాజెక్టు పనులు సైతం మొదలయ్యాయి. అలాగే ఎస్సారెస్పీ పరిధిలోని సరస్వతీ కాలువ, స్వర్ణ ప్రాజెక్టు పరిధిలోని స్వర్ణ కాలువ, గడ్డెన్న వాగు ప్రాజెక్టు పరిధిలోని కాలువల మరమత్తులకు సైతం అధికారులు ప్రతిపాదనలు రూపొందించగా ఆ ప్రతిపాదనలన్నింటికి ప్రభుత్వం ఆమోదముద్ర వేయడం సాగునీటికి రంగానికి శుభసూచకంగా పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా గడ్డెన్న వాగు, స్వర్ణ ప్రాజెక్టుల మరమత్తులకు సైతం ప్రభుత్వం నిధులు మంజూరు చేసేందుకు సిద్ధమవుతుండడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. దీంతో పాటు సదర్‌మాట్ బ్యారేజీ నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం ఎలక్ట్రిఫికేషన్ పనులకు సంబంధించి రూ.13 కోట్లను విడుదల చేయడంతో ఆ ప్రాజెక్టు ద్వారా రాబోయే వేసవి వరకు సాగునీరు అందబోతోంది. దీంతో పాటు జిల్లాలో మొత్తం 11 ఎత్తిపోతల పథకాలకు సంబంధించి కూడా ప్రభుత్వం నిధులు చేయడంతో ఈ పథకాల ద్వారా అదనపు ఆయకట్టు అం దుబాటులోకి రాబోతోంది. మొత్తానికి 2024 సంవత్సరం జిల్లా సాగునీటి రంగంలో సువర్ణ అధ్యయంగా పేర్కొంటున్నారు.

ఈ యేడు ప్రాజెక్టులకు నిధుల వరద

2024 సంవత్సరం జిల్లాలో సాగునీటి రంగానికి ఆశించిన కంటే రెండింతలుగా కలిసివచ్చిందని అంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జిల్లాలో సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ఇక్కడి రైతంగానికి బాసటగా నిలుస్తోందని అంటున్నారు. జిల్లాలో కీలకమైన ఎస్సారెస్పీ పరిధిలో గల సరస్వతీ కాలువతోపాటు కడెం, గడ్డెన్న వాగు, స్వర్ణ ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. డ్యాం రిహబిలిటేషన్ ఇంప్లిమేంటెషన్ ప్రొగ్రాం కింద ఇక్కడి ప్రాజెక్టులకు ఆధునీకరణ పనుల కోసం ప్రతిపాదనలు రూపొందించారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు మరమత్తుల కోసం రూ. 18 కోట్లతో అధికారులు మరమత్తుల కోసం ప్రతిపాదనలు సర్కారుకు నివేదించారు. ఈ నిధులతో ప్రాజెక్టుకు కొత్త కరకట్టలను నిర్మించడం అలాగే పండ్స్ రిఫేర్ చేయడం లాంటి పనులను చేపట్టనున్నారు. స్వర్ణ ప్రాజెక్టు మరమతుల కోసం కూడా అధికారులు రూ. 9 కోట్లతో ప్రతిపాదనలను నివేదించారు. ఈ నిధులతో స్వర్ణ ప్రాజెక్టుకు ఆరు కొత్త గేట్లను నిర్మించనున్నారు. అలాగే కడెం ప్రాజెక్టు పూర్తి ఆధునీకరణ పనుల కోసం రూ. 16 కోట్లతో డ్రిప్ పథకం కింద ప్రతిపాదనలు రూపొందించారు. డ్రిఫ్ కింద పంపిన ప్రతిపాదనలు రద్దు కావడంతో రాష్ట్రప్రభుత్వమే రూ.16 కోట్లను మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ నిధులతో కొత్తగా ప్రాజెక్టుకు నాలుగు గేట్లను అమర్చనున్నారు. ప్రాజెక్టుకు అవలవైపు ఈ గేట్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.



కాలేశ్వరం 27,28 ప్యాకేజీ పనులపై నజర్

నిర్మల్, ముథోల్ జిల్లాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన 27, 28 నంబర్ హైలెవల్ కాలువల నిర్మాణాలు బీఆర్ఎస్ పార్టీ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. అయితే 28వ ప్యాకేజీ పేరుతో రూ.800 కోట్లతో పనులు చేపట్టినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ పనులన్నీ నిలిచిపోయాయి. అలాగే ముథోల్ నియోజకవర్గానికి సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన 27వ నంబర్ హైలేవల్ కాలువ పరిస్థితి కూడా దయనీయంగా మారింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాళేశ్వరం హైలేవల్ కాలువల పనులపై దృష్టి కేంద్రీకరించింది. ఈ మేరకు సంబంధిత అధికారులతో పలుసార్లు చర్చలు జరిపి అంచనాలను సైతం పెంచేలా అధికారులను ఆదేశించింది.

కడెం ప్రాజెక్టు పూడికకు ఎట్టకేలకు మోక్షం

ఏళ్ల నుంచి కడెం ప్రాజెక్టుకు శాపంగా మారిన పూడిక విషయంలో ఆ ప్రాజెక్టుకు 2024 సంవత్సరం వరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పలు ప్రాజెక్టుల్లో పూడికతీత తీయాలని నిర్ణయించిన నేపథ్యంలో కడెం ప్రాజెక్టును పైలేట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జిల్లా సాగునీటి రంగంలో ఓ రికార్డుగా పేర్కొనవచ్చు. ప్రాజెక్టుల్లో పూడిక తీత వ్యవహారం ఎంతో వ్యయం కూడుకున్నదైనప్పటికి ప్రభుత్వం ఈ పూడికతీతను వెలిసి తీసేందుకు నిర్ణయించడం సాహసోపేత చర్యల్లో భాగంగా పేర్కొనవచ్చు. అయితే కడెం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం ఏడు టీఎంసీలుగా కాగా ప్రస్తుతం ఆ ప్రాజెక్టులో 3 టీ ఎంసీలకుపైగా పూడిక పేరుకుపోయి ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఈ పూడిక కారణంగా ప్రతియేటా వరద సమయంలో ఎగువ నుంచి వచ్చే వరద లెక్కలు గతి తప్పుతున్నాయి. దీని కారణంగా వరదను లెక్కించడంలో అధికారులు తడబడుతూ దిగువకు భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ప్రాజెక్టులోని నీరంతా వృధాగా దిగువకు ప్రవహిస్తోంది. అయితే ప్రభుత్వం కడెం ప్రాజెక్టు పూడికను వెలికితీయడమే కాకుండా ఆ పూడికను ఇసుక, మట్టి రూపంలో వేరు చేసి ఆ రెండింటిని వాణిజ్య అవసరాలకు ఉపయోగించే విధంగా కూడా ప్రణాళికలు రూపొందించారు. దీని సిల్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా కడెం ప్రాజెక్టు సమీప ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయనున్నారు.


నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

నోటికి గుడ్డలు కట్టుకొని సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో పనిచేస్తున్న సమగ్రశిక్షా ఉద్యోగులు 20వ రోజు ఆదివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నోటికి గుడ్డలు కట్టుకుని నిరసన ప్రదర్శనచేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా విద్యాశాఖలో వెన్నెముకగా పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. 30శాతం వెయిటేజ్ ప్రకటించాలని, విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. డీటీఎఫ్ అధ్యక్షుడు మహేంద్ర చారి, టీపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యుడు ఏ. విజయ్ కుమార్ మద్దతు తెలిపారు. అధైర్య పడకుండా సమ్మె కొనసాగించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, తక్షణం స్పందించి న్యాయం చేయాలన్నారు. సమగ్రశిక్షా ఉద్యోగ సంఘ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే ఆమరణ దీక్ష

భైంసా, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మొద్దు నిద్రను విడనాడి సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే వచ్చే నెల 5వ తేదీ నుంచి అమరణ నిరాహార దీక్ష చేపడుతానని కుంటాల మండల ఐఈఆర్‌పీ బర్ల రాజ్ కుమార్ మాదిగ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం భైంసాలో సంబంధిత విషయంలో పత్రిక ప్రకటనను విడుదల చేశారు. సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధన కోసం గాను సమగ్ర శిక్షా ఉద్యోగులు 20రోజులకు పైగా కాలం నుంచి సమ్మె చేపడుతున్న ప్రభుత్వం నిమ్మకు నిరెతికతనట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను, డిమాండ్లను నెరవేర్చేందుకు స్పష్టమైన హామీనిచ్చారని తెలిపారు. ఇప్పుడు హామీని విస్మరించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం వచ్చేనెల 4లోగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె డిమాండ్లు, సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో వచ్చే నెల 5 నుంచి అమరణ నిరహర దీక్షకు పూనుకుంటానని వెల్లడించారు. తద్వార జరిగే పరిణామాలన్నింటికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

పెంబి/ఖానాపూర్, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. ఆదివారం ఖానాపూర్ మండలంలోని ఎర్వ చింతల్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ పన్నెల జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆప్త ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ప్రజా శ్రేయస్సు, ఆరోగ్యం కోసం చేపట్టిన ఉచిత మెగా వైద్య శిబిర నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్, ఆర్డీవో విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

• గంజాయి, మద్యంపై ఉక్కుపాదం: ఎస్పీ

నిర్మల్‌కల్చరల్, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో కోరారు. డిసెంబరు 31 రాత్రి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించవద్దని తెలిపారు. బ్రీతింగ్ అనలైజర్‌లతో తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మైనర్ల కు బైక్‌లు ఇవ్వవద్దని, ప్రమాదాలు సంభవిస్తూ బాధపడాల్సి వస్తోందని తెలిపారు. నిబంధనలు పాటించాలని కోరారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

సోన్, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కడ్తాల్ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. ఎన్‌హెచ్ 44పై నిర్మించిన అండర్ బ్రిడ్జివద్ద గల సర్వీస్ రోడ్డు తమకు కావాలని కడ్తాల్ గ్రామస్థులు కోరుతున్నారు.

అడెల్లి ఆలయంలో కాళేశ్వరం సీసీఎఫ్ పూజలు

సారంగాపూర్, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): మండలంలో మహా ప్రసిద్ధి గాంచిన అడెల్లి ఆలయంలో ఆదివారం కాళేశ్వరం సీసీఎఫ్ ప్రభాకర్ సతీ సమేతంగా మొక్కులను మొక్కారు. ఆలయ పూజారి శ్రీనివాస్ అమ్మవారికి హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఆలయ సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. ఈయన వెంట ఎఫ్ఆర్‌వో రామకృష్ణరావు, సిబ్బంది అనిత, నజీర్ ఖాన్ ఉన్నారు.


పెంబిలో అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న స్వాములు

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

పెంబి, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పుప్పాల రమేష్ ఇంటి వద్ద పినుపాటి పాపారావు గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడి పూజ మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప. శరణం శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో పెంబి మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణ, భజనపాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గాండ్ల శంకర్, విలాస్, మహేందర్, చిన్నయ్య, అయ్యప్ప స్వాములు గోవింద్, ప్రవీణ్, ప్రతాప్ నాయక్, పాకాల సంతోష్, పరమేశ్వర్, తదితరులు ఉన్నారు.


వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

తురాటిలో మిషన్ భగీరథ పైపు లీకేజీ

నర్సాపూర్(జి), డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తురాటి గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీరు వృథాగాపోతోంది. వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. నాణ్యమైన పైపులతో మరమ్మతులు చేసి వెంటనే వినియోగంలోకి తేవాలంటున్నారు.

'పార్టీలో అందరినీ భాగస్వాములను చేయాలి'

నిర్మల్ కల్చరల్, డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీలో అన్నివర్గాల వారిని భాగస్వాములుగా చేయాలని బీజేపీ సంస్థాగత జిల్లా ఇన్‌చార్జి ఎన్నికల అధికారి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కే. అంజు కుమార్‌రెడ్డి అధ్యక్షతన వహించారు. ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ బీజేపీని తీసుకెళ్లాలన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలన్నారు. అన్ని వృత్తులు, వ్యాపారస్తులు, కూలీలు, బీడీ కార్మికులు అన్ని వర్గాల వారిని పార్టీలో పాల్గొనేలా చూడాలన్నారు. మండల సంస్థాగత ఎన్నికలు, జిల్లా ఎన్నికలు నిర్వహించుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధులు కావాలని శ్రేణులకు సూచించారు. నాయకులు రావుల రాంనాథ్, రాచకొండ సాగర్, తదితర మండల పరిశీలకులు, నాయకులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు ట్రోఫీ, ప్రైజ్‌మనీ అందజేత

నర్సాపూర్(జి), డిసెంబరు29 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గత నాలుగు రోజుల నుంచి సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సాపూర్(జి) మండల క్రికెట్ టోర్నమెంట్‌లో మండలంలోని 10గ్రామాల జట్లు మాత్రమే పాల్గొన్నాయి. క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన అన్ని జట్లు ఆటల్లో మంచి ప్రతిభను కనబరిచారు. చివరిగా ఫైనల్‌లో గొల్లమాడ, నర్సాపూర్(జి) జట్లు తలపడగా ఫైనల్‌లో నర్సాపూర్(జి) గ్రామం విజేతగా గెలుపొందారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సమత ఫౌండేషన్ చైర్మన్ సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను గుర్తుచేశారు. మొదటి, రెండవ, మూడవ బహుమతులు పొందిన జట్లను ఈ సందర్భంగా ప్రశంసించారు. మొదటి బహుమతి నర్సాపూర్(జి)(ఏ) ప్రైజ్ మనీ 16,000, ట్రోఫీ, రెండవ బహుమతి గొల్లమాడ ప్రైజ్ మనీ 10,000, ట్రోఫీ, మూడవ బహుమతి నర్సాపూర్(జి)(బి) ప్రైజ్ మనీ 5,000, ట్రోఫీ గెలుచుకున్నారు. కార్యక్రమంలో టీఎస్టీయూ ప్రెసిడెంట్ ప్రభాకర్, శ్రీనివాస్, గొల్లమాడ మాజీ సర్పంచ్ రాజేశ్వర్, గంగాధర్, గజేందర్ పటేల్, వెంకటేష్ గౌడ్, నగేష్, సమత ఫౌండేషన్ ఆర్గనైజర్ సాహెబ్ రావు, సీఈవో అనిల్ కుమార్, పీఆర్‌వో క్రాంతి కుమార్, ఉస్మానియా విద్యార్థి నాయకులు యోగేష్, నర్సాపూర్(జి) గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండువగా కూటరై ఉత్సవ వేడుకలు

భైంసా, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి):పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసఉత్సవాలు భక్తుల కోలాహం మధ్య ఘనంగా కొనసాగతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక శ్రేయస్ కాటన్ ఉద్యాన వనంలో నిర్వహించిన కూటరై ఉత్సవ వేడుకలు కన్నుల పండువగా కొనసాగాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన వేడులకు సాయంత్రం 5 వరకు భక్తుల సందడి మధ్య వైభవోపేతంగా సాగాయి. కూటరై ఉత్సవ వేడుకలలో భాగంగా ఉదయం వేళలో శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పద్మావతి, గోదాదేవి, వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై శ్రేయస్ కాటన్ ఉద్యాన వ న ం వరకు శోభాయాత్ర చేపట్టారు. అనంతరం పల్లకీసేవ చేపట్టి ఉత్సవ స్థలికి తరలించారు.శోభయాత్రలో పట్టణ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన మహిళలు కోలాటాలు వేస్తూ, భక్తి గేయాలు ఆలపిస్తు పాల్గొన్నారు. ఇక శార్వణీ నృత్యవిద్యానికేతన్ శిక్షకురాలు మియపూరం వాణి నేతృత్వంలో విద్యార్థులు శోభాయాత్ర, వేడుకస్థలి వద్ద చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు కూటరై ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకవచ్చాయి. మొదట శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్రం, తిరుప్పావై పారాయణం, తదుపరి లక్ష్మీ వేంకటేశ్వర ఆష్టోత్తర శతనామార్చన తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారికి విహార,వినోదార్థం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేపట్టగా మహిళలు గేయాలు, కీర్తనలు ఆలపించారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా పట్టణ పరిధిలో తొలిసారిగా నిర్వహించి కూటరై ఉత్సవాలలో భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.వెండి,బంగారు వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మైస గోపాల్, కోర్వ శ్రీకాంత్, విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు గుజ్జల్‌వార్ వెంకటేష్, డా.మహిపాల్, డా.రామకృష్ణగౌడ్, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులుపాటు పలువురు పాల్గొన్నారు.


కూటరై ఉత్సవ పూజలు నిర్వహిస్తున్న పండితులు


వేడుకలకు హాజరైన మహిళా భక్తులు


దేవతల వేషధారణతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థులు